: సుందరకాండ పఠనం – కార్యక్రమ ప్రారంభంలో.... : (01.10.2020)

పల్లవి : ఏమయ్యా ఓ రామయ్యా
ఎల్లా సేవించాలయ్యా నిను ఏమని కీర్తించాలయ్యా ॥ఏమయ్యా॥

చరణం : పదములు పడదామనుకుంటే
మారుతి చరణాలొదలడు
ఫలములు తినిపించాలంటే
పాపం శబరికి బెదురు ॥ఏమయ్యా॥

చరణం : పాదం కడగాలనుకుంటే
పదపడి గుహుడే తయ్యారు
ప్రాణాలిద్దామనుకుంటే
పక్షి జటాయువులుంటారు ॥ఏమయ్యా॥

చరణం : కమ్మని చరితం రాద్దామంటే
కవి వాల్మీకిని కానయ్యా
గానముతో కొలవాలంటే
ఘనత్యాగయ్యను కాదయ్యా ॥ఏమయ్యా॥

చరణం : ఆశతో కోవెల కడదామంటే
తాసీల్దారును కానయ్యా
ఆఖరికి మనసిద్దామంటే
అది ఏనాడో నీదయ్యా ॥ఏమయ్యా॥

– – –